నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
శుక్రవారం 19
ఏప్రిల్ 2024
పేజీలు 8

# తొలిరోజు 9 మంది నామినేషన్లు దాఖలు

- మొత్తం 14 సెట్ల నామినేషన్లు .
- సజావుగా నామినేషన్ల ప్రక్రియ
.. సర్వేపల్లి, కందుకూరుకు నామినేషన్లు
.. జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్టులు
... ఇప్పటివరకు కోటి 78 లక్షల స్వాధీనం
.. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** జిల్లాలో ఈరోజు సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణన్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జిల్లా ఎస్.పి ఆరిఫ్ హఫీస్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు నుండి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఎన్నికల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఎన్నికల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన నామినేషన్లు పరిశీలన, 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు. ఎన్నికల నామినేషన్లు శలవు దినములలో నామినేషన్లు తీసుకోవడం జరగదన్నారు. మే13వ తేదీన జిల్లాలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులు ఇప్పటికే జిల్లాకు వచ్చారన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీసు పరిశీలకులు ఈ నెల 24 వ తేదీన జిల్లాకు వస్తారన్నారు. నెల్లూరు జిల్లాలో మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు జరుగుతుందన్నారు. జిల్లాలో ఈరోజు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక నామినేషన్ వేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలలో 9 మంది 14 నామినేషన్లు వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్.పి ఆరిఫ్ హఫీస్ మాట్లాడుతూ జిల్లాలోఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటినుండి ఎన్నికల ప్రవర్తన నియమా వళిని అమలు చేస్తున్నా మన్నారు. జిల్లాలో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా 18 చెక్ పోస్ట్ లను జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక కోటి 78 లక్షల రూపాయల నగదునుచెక్ పోస్టుల్లో తనిఖీలు చేపట్టి సీజ్ చేయడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అంజన సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదల పార్టీ ని గెలిపించండి

-నేడు ఎంపీగా నామినేషన్
-జిల్లాలో అనేక ఉద్యమాలకు అండగా నిలిచా
పేదల జీవితాల్లో మార్పు రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం
- నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా తాను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ ఆదరించి తనని గెలిపించాలని ఏఐసీసీ నేత నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు కోరారు. నెల్లూరు నగరంలో డిఆర్ ఉత్తమ్ హోటల్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు స్థానానికి సంబంధించి శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తాను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నెల్లూరు నగరంలో ఏర్పాటు చేశామని ఆ మహనీయుడికి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. తాను నెల్లూరు జిల్లా లో కలెక్టర్ గా పనిచేసే సమయం లో ప్రజల మనసులు గెలుచుకున్నానన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు జరిగేలా నిరంతరం శ్రమించానన్నారు.దేశంలో అనేక సంస్కరణలను కాంగ్రెస్ పార్టీ తీసుకుని వచ్చిందని,పేద ప్రజల బాగుకోసం అనేక చట్టాలను చేసామన్నారు . జాతీయస్థాయిలో వామపక్షాలు తో కలుపుకుని జాతీయ సలహా మండలి లో సభ్యుడిగా పనిచేసి పేదల జీవితాల్లో వెలుగులు తీసుకుని వచ్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేశానని పేర్కొన్నారు. గతంలో అధికారిగా నేను పనిచేసిన అనుభవంతో నెల్లూరు పార్లమెంటు ను ఏ విధంగా అభివృద్ధి చేయాలో తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని తెలిపారు.ప్రజలు తనకు ఎంపీ గా అవకాశం ఇస్తే నెల్లూరు పార్లమెంటు ను అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.తాను జిల్లా కలెక్టర్ గా పని చేసే సమయం లో ప్రతి సోమవారం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు అధిక సమయం కేటాయించానన్నారు. సమాజం లో చదువులేని వారికి నిరక్షరాస్యత పోగొట్టె దానికి నెల్లూరు జిల్లా కేంద్రంగా సాక్షరత విద్యా (వయోజన విద్య)కు శ్రీకారం చుట్టామన్నారు. యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు రావలన్నా,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మహిళలు చదువుతో పాటు సారాయి నిర్మూలన లక్ష్యంగా సారాయి ఉద్యమం చేపట్టినప్పుడు తన వంతుగా అండగా నిలిచానన్నారు. పేదల జీవితాల్లో మార్పులు రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

ఆదాల, విజయసాయిరెడ్డి ని

# అత్యధిక మెజారిటీతో గెలిపించండి

-జగనన్న అధికారం లో ఉంటేనే సంక్షేమ పథకాలూ మన ఇంటి వద్దకే వస్తాయి
-మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్,)**నెల్లూరు రూరల్ నియోజకవర్గం స్థానిక 41వ డివిజన్ దమాయదిబ్బ లో నెల్లూరు నగర మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్ స్థానిక కార్పొరేటర్ కువ్వాకుల విజయలక్ష్మి గారితో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మీలో ఒక దాన్ని అయిన నన్ను మేయర్ ని చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిది అని తెలియచేశారు. జగనన్న అధికారం లో ఉంటే మనలాంటి సామాన్య కుటుంబాల ఇళ్ళకి సంక్షేమ పథకాలు వస్తాయి, లేకుంటే జన్మభూమి కమిటీల ఇళ్ల చుట్టు మనం తిరగాలి, దేశం లో ఎక్కడ లేని విధంగా పేదవాడికి అండ గా నిలబడిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం, అటువంటి ప్రభుత్వానికి మనమంతా అండగా నిలబడాల్సిన రోజు వచ్చింది అన్నారు, అభివృద్ధికి మారుపేరైన ఆదాల ప్రభాకర్ రెడ్డి గారిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే గా, నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా వేణుంబాక విజయసాయిరెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా కోరారు.ప్రతి గడపలో ప్రజా స్పందన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు ఉందని తెలిపారు.స్థానిక డివిజన్ కార్పొరేటర్ కువ్వాకుల విజయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లో పేదలకు సంక్షేమం అందించడం లో మేము భాగస్వామ్యులు కావడం మా అదృష్టం, 41 వ డివిజన్ లో ప్రతి కుటుంబం జగనన్న కు, అతితక్కువ కాలం లో 41 వ డివిజన్ లోని 90 % పైగా కావలసిన అభివృధి పనులను పూర్తి చేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటాము అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ డివిజన్ ఇంచార్జ్ కువ్వాకుల బాబ్జీ గారు, స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అద్దంకి కృష్ణ ,%ఎజాచీ% ప్రసాద్, వేలూరు గోపి, ఏడుకొండలు ,శేఖర్ , మల్లీ శ్రీనివాసులు, కట్టా చిన్నా, వంశీ, రాజా, రాము, ప్రవీణ్, చంటి ,పరశురాం, శివ, తేజ, మణికంఠ. మహిళా వైస్సార్సీపీ నాయకురాళ్లు సావిత్రమ్మ, కామేశ్వరమ్మ కామాక్షమ్మ, సుమలత, కొండమ్మ, లోకి, లక్ష్మి, ప్రేమ ,స్వాతి, సంధ్య వెంకటమ్మ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పథకాలు పేరుకే పరిమితం...

- గత ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం
- విజన్ ఉన్న నాయకులు చంద్రబాబు, నారాయణ
- రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీకే సాధ్యం
- ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డిలను గెలిపించండి
- ప్రజల్ని అభ్యర్థించిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె సింధూర



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్నీ కేవలం పేరుకే పరిమితమయ్యాయని, ఒక్కటి కూడా అమలుకి నోచుకోలేదని మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె సింధూర ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె నగరంలోని 44వ డివిజన్ బార్కాస్ సెంటర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ లోని ప్రతి ఇంటికి...2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకి ఆమె వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే గా మా నాన్న పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని సింధూర కోరారు. అనంతరం డాక్టర్ సింధూర పొంగూరు మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని, సంక్షేమాన్ని ప్రజలకి అందించాలన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఈ రెండింటిని మరచిపోయిందని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలను కేవలం పేరుకే పరిమితమయ్యాయని, ఒక్కటి కూడా అమలుకి నోచుకోలేదన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభి వృద్ధితోపాటు ప్రజలకి సంక్షేమాన్ని అందించిందన్నారు. మా నాన్న నెల్లూరు గడ్డ మీద పుట్టి పెరిగారు కాబట్టే నెల్లూరుకి ఏదో ఒకటి చేయాలన్న మంచి ఉద్దేశంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆయన మంత్రిగా పని చేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడి పెద్ద మొత్తం నిధులు తీసుకువచ్చి నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నెక్లెస్ రోడ్డు, నిరుపేదలకి టిడ్కో గృహాలు, ముస్లింల కోసం బారా షహీద్ దర్గా, షాదీ మంజిల్, మహిళల కోసం ప్రత్యేకంగా కాలేజీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కార్యక్రమాలను చేశారన్నారు. దాదాపు వాటిలో కొన్ని 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. కానీ ఆ తరువాత ప్రభుత్వం వాటన్నింటిని పక్కన పెట్టేసిందన్నారు. ఎలాగైనా నా సిటీని కంట్రీలోనే బెస్ట్ సిటీగా చేయాలన్న సంకల్పంతో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు, నారాయణ ఓ విజన్ ఉన్న నాయకులు అని తెలిపారు. రానున్న భావితరాలకు మంచి చేయాలన్నదే నారాయణ లక్ష్యమన్నారు. ఏ ఇంటికెళ్లినా, ఏ డివిజన్ కెళ్లినా, ప్రజలందరూ మమ్మల్ని ఎంతో సంతోషంగా ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించాలని ఆమె ప్రజల్ని కోరారు.

# నెల్లూరు నియోజకవర్గం

## అర్ధరాత్రి చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన ఎస్పీ హాఫీజ్

## అనుమానితుల వేలి ముద్రలను సేకరించండి

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు







**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంతోపాటు పలు మండలాల్లో బుధవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ ఆకస్మికంగా నైట్ బీట్లు, చెక్ పోస్ట్ లను తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా అక్రమ రవాణా అరికట్టుటకు , నేర నియంత్రణకు బుజ బుజ నెల్లూరు, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న చెక్ పోస్టు లను, %దీఎ% నగర్ పరిధిలోని నైట్ బీట్ లను ఆకస్మిక తనిఖీ చేసి, గస్తీ ఎలా ఉందో స్వయంగా పర్యవేక్షించారు. సమర్ధవంతంగా రాత్రి బీట్లు అమలు చేయాలని, రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. బీట్ బుక్ లో నమోదు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, బీట్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లాఠీని కలిగి ఉండాలని, నేరచరిత్ర గలవారిపై, అనుమానితులపై నిఘా ఉంచాలన్నారు. రాత్రి సమయాలలో అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క వేలిముద్రలు, అడ్రస్, ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలన్నారు. చెక్ పోస్టుల వద్ద రాత్రి పూట అక్రమ రవాణా అరికట్టుట కొరకు వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలన్నారు. ప్రధాన చెక్ పోస్టులు వద్ద తనిఖీలు నిర్వహించి ఎన్నికలు దృష్ట్యా నగదు, మద్యం నిషేధిత ఉత్పత్తులు రవాణాను అరికట్టేల కార్లు డిక్కిలు, లగేజీ వాహనాలను స్వయంగా పరిశీలించారు. రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, తనిఖీ చేయవలసిన విధివిధానాలపై చెక్ పోస్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు . ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ రామకృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మా నాన్న నారాయణ మాట ఇచ్చారంటే చేసి తీరుతారు

## టిడిపి అధికారంలోకి వస్తే మహిళా సాధికారతకు పెద్దపీట

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు

## పొంగూరు నారాయణ కుమార్తె శరణి



**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సాధికారతకు పెద్దపేట వేయడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెల రూ.1500 ఆర్థిక చేయూతనందించనుందని అలాగే తల్లికి వందనం పథకం కింద ప్రతి ఏడాది ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి చదువుల కోసం రూ. 15000 రూపాయలు అందించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుందని నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు శరణి అన్నారు. గురువారం 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ పరిసర ప్రాంతంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఆమె ఎండ కట్టారు.జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని పూర్తి చెయ్యకుండా వదిలేశారన్నారు. అర్హులైన అనేకమందికి పింఛన్లు అందడం లేదన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ఏవో సాకులు చూపి పథకాలను తొలగించడం అన్యాయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలందరికీ లబ్ధి చేకూరేలా అనేక సంక్షేమ పథకాలను అందిస్తే వైసిపి ప్రభుత్వం వాటిల్ని రద్దుచేసి నిరుపేదలను దారుణంగా మోసం చేసిందన్నారు. సరికొత్త టెక్నాలజీతో నిర్మించిన 47 వేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేశారన్నారు. ప్రజల కష్టాలు తీరాలంటే తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలన్నారు.వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ అసెంబ్లీ అభ్యర్థి నారాయణ కు అలాగే పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

## విజయ్ సాయి రెడ్డితో మన ఎమ్మార్పీఎస్ నేతలు భేటీ

## ... ధన్యవాదాలు తెలియజేసిన నేతలు



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ నందు నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ విజయసాయి రెడ్డి క్యాంపు కార్యాలయంలో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పదవిని రాష్ట్ర ఉన్నత పదవులను మన ఎమ్మార్పీఎస్ సభ్యులకు అందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. విజయ్ సాయి రెడ్డి సానుకూలంగా స్పందించారు అనంతరం మన ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాదిగల కు సుముచిత స్థానం స్థానం కల్పిస్తామని రాష్ట్ర పదవులను కూడా అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారని విజయ సాయి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ముట్లూరు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన వంగూపురి రవి, టిపి గూడూరు మండలాధ్యక్షుడు తాళ్లూరు పృథ్వీ తేజ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు రమణ రాజ, ఆదూరి దామోదర్, పల్లాల వెంకటేష్ పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## నెల్లూరు అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా

## .-విజయసాయిరెడ్డి



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**నెల్లూరు అభివృద్ధికి శక్తివంచన లేకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తానని నెల్లూరు వైఎస్సార్సీపీ పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు సీటి నియోజకవర్గం 53,54 వ డివిజన్ లలో సిటి అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 54 వ వార్డు కార్పొరేటర్ షేక్ సఫియా బేగం పార్టీ నాయకులు ఆనం జయకుమర్ రెడ్డి షేక్ ముజీర్ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. 53,54 డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వచ్చే ఐదేళ్ల కాలంలో ఏ ఏ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామో వివరించే బ్రోచర్లు పంచుతూ వైఎస్ఆర్ సిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు..

ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. మునిసిపల్ మంత్రిగా నారాయణ నెల్లూరు కార్పోరేషన్ అభివృద్ధికి రూ.5,200 కోట్లు వ్యయం చేసినట్టు ఆయన చెబుతున్నారని,వేల కోట్లతో పనులు జరిగితే ఈ నగరం ఇలా ఉండేదా అని టీడీపీ అభ్యర్థి నారాయణను ప్రశ్నించారు..మంత్రిగా ఆయమ నెల్లూరుకి చెసింది ఏమీ లేదన్నారు.54 డివిజన్ ఇస్లాంపేట, జనార్ధన్ రెడ్డి కాలని, వెంకటేశ్వరపురంలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామన్నారు..రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ కాలనిలలో అన్ని మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. 54 వార్డులోనగదు బదిలీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా రూ.80.45 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పుకొచ్చారు. వెంకటేశ్వరపురం కాలనీలో టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు..ఈ వార్డులోని జనార్దన కాలనీలో ముస్లింల కోసం షాదీ మంజిల్ నిర్మాణం చెస్తామని తెలిపారు.జనార్దనరెడ్డి కాలనీలో హిందూ శ్మశాన వాటిక ఏర్పాటు చెస్తామని అన్నారు.వెంకటేశ్వరపురం మెయిన్ రోడ్ విస్తరణతో ఇళ్లు కోల్పోయిన 36 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని అలాగే భగత్ సింగ్ నగర్లో 3 ఏళ్లుగా ఏర్పాటు చేయని 15 కరెంటు స్తంభాల ఏర్పాటుకు కృషి చెస్తామని, వెంకటేశ్వరపురం టిడ్కో ఇళ్ల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసి దానికి రవాణా సదుపాయాల కల్పిస్తామని హామీ ఇచ్చారు..వెంకటేశ్వరపురం నుంచి గాంధీ గిరిజన కాలనీకి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు..


**CHANGE OF NAME**

I, TALARI PUSHPA W/o TALARI SRINIVASULU (Old Name) resident of D.No. 26-10-518, 2nd Street, Sundharaiah Colony,Padarupalli, Nellore,SPSR Nellore Dist. (A.P) do hereby change my name as

THALARI PUSHPA
W/o THALARI SRINIVASULU
(New Name)



**పంటపాలెం గ్రామ పంచాయితీ**

ఆర్.ఓ.సి నెంబర్ 3/2024 టెండరు ప్రకటన తేది 30-03-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, పంటపాలెం గ్రామ పంచాయతీ ఏరియా నందు 1.4.2024 నుండి 31.3.2025 తేది వరకు గ్రామ పంచాయతీ నందు వివిధ సేవలు నిర్వహించుటకు దండోరా మూలముగా టెండర్ దాఖలు చేయవలెనని తేది 30.03.2024 న తెలియజేయడమైనది. సదరు సేవల మీద సిబ్బందిని పంపుటకు ఆసక్తి ఉన్న కాంట్రాక్టుకు గ్రామ పంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండరు దాఖలు తేది21.4.2024 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు హాజరైన టెండర్‌దారుల సమక్షము నందు సీల్డ్ టెండర్లు తెరువబడును. మిగిలిన నిబంధనలు మరియు వివరములు కార్యాలయము పని వేళలందు వచ్చి తెలుసుకొనవచ్చును. గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రతిరోజు పంపవలెను. షరతులు వర్తించును. పై టెండర్‌లో ఆమోదం తెలుపుటకు తుది నిర్ణయం పంచాయతీ వారిది. టెండరు తేదిని పభుత్వం వారు సెలవుగా ప్రకటించిన ఎడల మరుసటి రోజు కార్యాలయము పని వేళల్లో స్వీకరించబడును.

| వ.నెం | వివరములు | టెండర్ ధరావత్తు రూ. |
|---|---|---|
| 1 | స్కీము పంపు ఆపరేటర్లు ఎనిమిది (8) | రూ.400 |
| 2 | పారిశుద్ధ్య కార్మికులు ఏడు మంది (7) | రూ.400 |
| 3 | ఎలక్ట్రీషియన్ ఒకరు (1) | రూ.400 |
| 4 | స్విచ్ ఆపరేటర్లు ముగ్గురు (3) | రూ.400 |
| 5 | ట్రాక్టర్ డ్రైవర్ ఒకరు (1) | రూ.400 |

సం/- రావుల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి, పంటపాలెం గ్రామ పంచాయతీ, ముత్తుకూరు మండలం.

# ఈనెల 24 లోగా తుది ఓటరు జాబితా

- ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- 26న నామినేషన్ల స్క్రూటీని
- ఈనెల 27, 28 తేదీల్లో ప్రభుత్వ సెలవులు
- 29న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- 29 మధ్యాహ్నం 3.15 గంటలకు అభ్యర్ధులకు గుర్తుల కేటాయింపు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను ఈనెల 24 లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ వెల్లడించారు. గురువారం ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 20,53,397 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని, ఈనెల 14 తో నూతన ఓటు నమోదుకు గడువు ముగిసిందని, ఓటు నమోదు కోసం వచ్చిన ఫామ్-6, ఓట్ల షిఫ్టింగ్ కోసం వచ్చిన ఫామ్-8 దరఖాస్తులను పరిష్కరించి ఈనెల 24లోగా తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామన్నారు. నామినేషన్లకు సంబంధించి ఈనెల 25 చివరి తేదీ అని, 26న స్క్రూటీని, 27, 28 సెలవు దినములు కావున 29వ తేదీ ఒక్కరోజు మాత్రమే ఉపసంహరణకు గడువు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే, మధ్యాహ్నం 3.15 గంటలకు అభ్యర్థులకు గుర్తులు కేటా యిస్తామన్నారు. ఇప్పటినుంచి అభ్యర్థుల వాహనాలకు మాత్రమే ప్రచారానికి అనుమతి ఉంటుందని, అన్ని ఆర్వో కార్యాలయాల్లో అనుమతులు పొందాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ జిల్లా ప్రెసిడెంట్ కు మాత్రం ఒక వాహనానికి అనుమతి ఉంటుందని, దీనికి జిల్లా కలెక్టర్ వద్ద అనుమతి పొందాలని చెప్పారు. నామినేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ఖర్చులన్నీ లెక్కల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. సెక్షన్ 127-ఎ ప్రకారం పత్రికల్లో ఇస్తున్న ప్రకటనలకు తప్పనిసరిగా పబ్లిషర్ పేరును ముద్రించాలని సూచించారు. జిల్లాకు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు విచ్చేసారని, త్వరలోనే పోలీసు, జనరల్ అబ్జర్వర్లు కూడా రానున్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచారానికి అనుమతులు అవసరం లేదని, సమీప పోలీస్ స్టేషన్, సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమాచారం మాత్రం తప్పకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఓట్లను ఫెసిలిటేషన్ సెంటర్లోనే వేయాలని, సిఆర్పిఎఫ్, ఆర్మీ మొదలగు సర్వీసు ఓటర్లు మాత్రమే పోస్టులో పంపనున్నట్లు కలెక్టర్ చెప్పారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాలయం గేటు నుంచి 100 మీటర్ల అవతల వరకు మాత్రమే వాహనాలను అనుమతి వుంటుందని, 100 మీటర్ల లోపు మూడు వాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ, డిఆర్ఓ లవన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి జి నారాయణ, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, సీపీఐ నుంచి అజయ్‌కుమార్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం అధికారులు ఆషర్, అశోక్ పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉంటా...



**విడవలూరు మేజర్ న్యూస్.** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు తాను అండగా ఉంటానని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుపుతున్న కొండ వెంకయ్య అన్నారు , మండల కేంద్రమైన విడవలూరు లోని సాయిబాబా కళ్యాణ మండపంలో గురువారం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంతోపాటు ఈ వైసీపీ ప్రభుత్వంలో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పూర్తిగా వెనుకబడిపోయారని ఆవేదన చెందారు తాను ఈ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని తనను అందరు ఆశీర్వదించాలని ఆయన కోరారు ముఖ్యంగా ఈ ప్రభుత్వ హయాంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని ఆవేదన చెందారు అంతేకాకుండా అభివృద్ధి కూడా జరగకపోవడంతో గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉండిపోయాయని గుర్తు చేశారు ముఖ్యంగా ఈ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ లేకపోవటంతో యువత ఉపాధి కోసం అల్లాడిపోతున్నారని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించాడు అంతేకాకుండా ఎన్నికల్లో తన విజయం సాధిస్తే ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పక్షాన పోరాడుతానని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక యువత పాల్గొన్నారు.

## డేవిస్ పేటలో కూరగాయలు పండించే రైతులకు అండగా ఉంటాం:: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)** ఇందుకూరుపేట మండలంలోని డేవిస్ పేట గ్రామంలో కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని గ్రామస్తులు, నాయకులు గజమాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి పల్లెలను, పట్టణాలుగా తీర్చిదిద్దామని, ప్రతి ఒక్కరికి నేను అండగా ఉంటానని ఎవరికి ఏ ఆపద వచ్చినా మీకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అలాగే డేవిస్ పేట గ్రామస్తులు కూరగాయల పండించి, వ్యాపారం చేస్తున్నారని, వారికి తగిన సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, స్థానిక ఇందుకూరుపేట మండల నాయకులు పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, కోవూరు నియోజకవర్గ కేర్ టేకర్స్ గుడి హరికుమార్ రెడ్డి చప్పిడి శ్రీనివాసన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాజేంద్ర, కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, పెనుబల్లి రామచంద్ర నాయుడు, దేవి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి, మెట్ట రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు మూడు నామినేషన్లు దాఖలు.





- నామినేషన్ల పర్వం ప్రారంభం.
- తొలిరోజే ప్రధాన పార్టీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు.
- కోవూరు లోని నామినేషన్ల కేంద్రం వద్ద ఇరు పార్టీల నాయకులు మధ్య తోపులాట.
- ఉద్రిక్తత పరిస్థితులను అరికట్టిన పోలీసులు.



**విడవలూరు మేజర్ న్యూస్.** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మొదటి ప్రక్రియ నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభమైంది. ఇందులో భాగంగా మొదటి రోజే ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్సిపి టిడిపి అభ్యర్థులు వారి వారి నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సేతు మాధవన్ కు అందజేశారు. వైసిపి అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలసి నామినేషన్ల కేంద్రానికి చేరుకున్నారు తన తల్లి శ్రీ లక్ష్మీదేవి ఆశీస్సులు తీసుకున్న ఆయన తన భార్య గీతారెడ్డి కుమారుడు రజత్ కుమార్ రెడ్డి కోడలు పూజా రెడ్డితో కలసి నామినేషన్ల కేంద్రానికి వెళ్లి రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్లను అందజేశారు అలాగే టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నామినేషన్లు పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు తొలుత నెల్లూరు టౌన్ టిడిపి నారాయణ, నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు టిడిపి ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు అబ్దుల్ అజీజ్ తో కలసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ప్రశాంతి రెడ్డి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

**11.04 నిమిషాలకు ప్రసన్న నామినేషన్.**

కోవూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తన సెంటిమెంట్కు అనుగుణంగా తొలుత తన తల్లి శ్రీ లక్ష్మీదేవి ఆశీస్సులతో ఉదయం 11 గంటల నాలుగు నిమిషాలకు తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి సేతు మాధవన్ కు అందజేశారు. ఇప్పటికే ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒకసారి మంత్రివర్యులుగా పనిచేసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఈసారి కూడా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**11.20 నిమిషాలకు ప్రశాంతి రెడ్డి నామినేషన్.**

కోవూరు నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున బరిలో నిలుస్తున్న తొలి మహిళ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గురువారం ఉదయం 11 గంటల 20 నిమిషాలకు తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సేతు మాధవన్ కు అందజేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు వెల్లడించారు రానున్న ఎన్నికల్లో తన విజయం సాధించి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

**కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితి.బి**

కోవూరు లోని ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద ఉదయం 11 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు దాదాపు ఒకటిన్నర గంట సేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి అభ్యర్థులు ఒకే రోజు నామినేషన్లు దాఖలు చేయడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒకే సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకోవడంతో వారి వారి అనుచర గనం పెద్ద సంఖ్యలో నామినేషన్ల కేంద్రం లకు తరలివచ్చారు. దీంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు నానా అవస్థలు పడ్డారు ఒకానొక సమయంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు మధ్య ఉద్రిక్తత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి దీంతో నెల్లూరు రూరల్ డి.ఎస్.పి వీరాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది దీంతో ఉద్రిక్తత పరిస్థితులు సద్దుమణిగాయి.

# ఆత్మకూరు అసెంబ్లీకి ఎన్నికల నోటిఫికేషన్‌జారీ

### -నామినేషన్లప్రక్రియ ప్రారంభం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలకోసం గురువారం స్థానిక ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత నోటిఫికేషన్ జారీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎన్నికల కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల గెజిట్‌నోటిఫికేషన్ జారీ చేశామని, నామినేషన్ల స్వీకరణ ప్రారంభించామని పేర్కొన్నారు. గురువారం నుండి ఈనెల 25వతేదీవరకు ఉదయం11గంటలనుండి మధ్యాహ్నం 3గంటలవరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. ఈనెల26వతేదీ ఉదయం 11గంటలనుండి మధ్యాహ్నం 3గంటలవరకు నామినేషన్ల పరిశీలన జరుపుతామని ఆమె వివరించారు. ఈనెల 29వతేదీ మధ్యాహ్నం 3గంటలవరకు నామినేషన్ల ఉపసంహరణ గడువుగా ఉందన్నారు. మేనెల13వతేదీ ఉదయం 7నుండి సాయంత్రం 5గంటలవరకు పోలింగ్ నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఓట్లలెక్కింపు కార్యక్రమం జూన్4వతేదీ ఉంటుందని మధులత పేర్కొన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో ఆరుమండలాలు, ఒక మున్సిపాలిటీ ఉండగా 278పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, అన్ని కేంద్రాలను పరిశీలించి కనీసవసతులు ఉండేలా ఏర్పాటు చేశామని, చిన్నపాటి మార్పులు కూడా ప్రజల సౌకర్యార్థం చేశామని ఆమె వివరించారు. ఓటర్ల జాబితాలో విచారణల అనంతరం 1428ఓట్లు తొలగించామని, 2వేలమందికి ఓటు హక్కు నూతనంగా కల్పించామని మధులత వివరించారు. నియోజకవర్గంలో గత ఎన్నికల పోలింగ్ తదితరాలను పరిశీలించి 66 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించామని , ఆకేంద్రాల్లో గట్టి బందోబస్తు ఉండేలా ఏర్పాటు చేస్తామని , ఎన్నికలకు సంబంధించి పివోలు, ఏపివోలు, రూట్ ఆఫీసర్లు తదితర సిబ్బందిని సిద్ధంగా ఉంచామని, వారికి తొలివిడత శిక్షణ నెల్లూరు కలెక్టరేట్‌లో , తదుపరి శిక్షణ ఆత్మకూరులోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో నిర్వహిస్తామని ఆర్డీవో వెల్లడించారు. ఎన్నికల సామగ్రిపంపిణీ, పోలింగ్ అనంతరం బ్యాలెట్‌బాక్సుల స్వీకరణ ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేయనున్నామని, అక్కడే తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాటు చేస్తామని, అక్కడనుండి బ్యాలెట్‌బాక్సులను నెల్లూరు పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజికి చేర్చనున్నామని, అక్కడే ఓట్ల లెక్కింపు జరుగుతుందని మధులత వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి ఒడిదుడుకులు, అవకతవకలు, హింసాత్మక సంఘటనలు లేకుండా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు కూడా సహకరించాలని ఆర్డీవో , ఇఆర్వో మధులత కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక తహశిల్దారు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్.బాలనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## . "ఆనం", "వేమిరెడ్డి"లను గెలిపించాలి

### -మరింతగా అభివృద్ధికి చోటివ్వాలి
### -టిడిపి రాష్ట్ర కార్యదర్శి పులిమి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూరిస్తే ఆత్మకూరు నియోజకవర్గం మరింతగా అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకుంటుందని రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై మున్సిపల్ పరిధిలోని టిడ్కోగృహసముదాయం వద్ద తెలుగుదేశం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పులిమి శైలజారెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు అక్కడి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గతంలో ఐదేళ్ళపాటు ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించారని, విద్య,వైద్యం,రోడ్డు,రవాణా, సాగు,తాగునీరు తదితరాలకోసం 100పడకల వైద్యశాల, అనేక ప్రత్యేకతరహా విద్యాసంస్థలు, ఆర్డీవో కార్యాలయం, మున్సిపాలిటీ సాధించారని, వంతెనలు, రోడ్లు నిర్మించారని వారు పేర్కొన్నారు. ఈదపా మళ్ళీ రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా గెలిపిస్తే మరింతగా అభివృద్ధి, సంక్షేమం సాధిస్తారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చల్లా రవికుమార్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, గంధళ్ళవేణు(కౌన్సిలర్), తోడేటి వెంకటయ్య, వడ్లమూడి వజ్రమ్మ, పెళ్ళూరు సునీత, కోటే ,సూరా భాస్కర్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చేవూరును గెలిపించాలి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్,:** ఆత్మకూరు శాసనసభ నియోజకవర్గం ఇండియా కూటమి అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం గురువారం ఆత్మకూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గం మండల కార్యదర్శులు మరియు ముఖ్య నేతల సమావేశం సిపియం పార్టీ ఆత్మకూరు పట్టణ కార్యదర్శి డేవిడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సిపియం పార్టీ సెక్రటరియేట్ సభ్యులు మూలి వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీపతి మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ సందాని భాష, సి ఐ టి యు ఆత్మకూరు మండల అధ్యక్షులు నాగయ్య మరియు అనంత సాగరం మర్రిపాడు పేట మండలాల కార్యదర్శులు అన్వర్ రంతుల్లా మరియు ప్రముఖ న్యాయవాది కె. వి శేషారెడ్డి. రైతు సంఘ నాయకులు కృష్ణమోహన్ కాంగ్రెస్ నాయకులు వన్నం నాగరాజు యువజన నాయకులు నందాశ్రీను వాసులు పార్టీ సభ్యులు రమణయ్య ప్రజానాట్యమండల నాయకులు గద్దర్ బాబు పాల్గొన్నారు.

### టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్ ):** సంగం మండలం కొరిమెర్ల గ్రామంలో టీడీపీ నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. టీడీపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోనీ ప్రతీ గ్రామంలో ఆనం రామనారాయణ రెడ్డి చేసిన అభివృద్దే కనుపడుతుందని అన్నారు. టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్వయంగా చెప్తున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టీడీపీ నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి ,ప్రకాష్ నాయుడు, అనీల్ రెడ్డి,షేక్ బాబు,షేక్ రసూల్ ,జనసేన నాయకులు ఆనంద్ రావు,మధన్ కుమార్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీకే పాడులో హెూం ఓటింగ్ పై సర్వే



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం పడమటి కమ్మంపాడు పంచాయతీ గ్రామాల్లో సెక్టార్ అధికారి పి. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూం ఓటింగ్ పై ఇంటింటి సర్వే నిర్వహించారు. బూత్ వద్దకు వెళ్ళలేని దివ్యాంగులు,85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు వీలుగా కార్యక్రమాన్ని నిర్వహించారు.12 (డి) దరఖాస్తులు అందించి వారి వివరాలు పొందుపరిచి ఓటు వినియోగించుకునేలా అవగాహన కల్పించారు. ఎన్నికలు జరిగే ఐదు రోజులు ముందు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పోస్టల్ బ్యాలెట్ సేకరణ చేపడతారని శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బి. ఎల్.వో లు దగ్గోలు.ఫె ర్రీ, ఎం నవీన్, పి రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

### సాగరంలో హెూరెత్తిన టిడిపి ఎన్నికల ప్రచారం

### భారీగా పాల్గొన్న కూటమి కార్యకర్తలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంత సాగరంలో గురువారం మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత అధ్యక్షతన కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం హెూరెత్తింది. టిడిపి, బిజేపి, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రచారానికి భారీగా కదలి వచ్చారు. పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నీ అఖండ మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ముస్తాపురం, పాతాళపల్లి, గోవిందం పల్లి గ్రామాల్లోనూ ప్రచారం చేపట్టారు.పాతాళపల్లిలో సీనియర్ నాయకుడు చల్లా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది.ప్రచారానికి గ్రామస్తులు ఓటర్ల నుంచి విశేష స్పందన వచ్చింది. మాజీ మండలాధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, బిజేపి మండల అధ్యక్షుడు వల్లూరు రాజేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మాకిరెడ్డి జనార్దన్ రెడ్డి, టిడిపి సీనియర్ నేత కొమ్మి తిరుపతి నాయుడు, ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ, తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకుడు చల్లా శివారెడ్డి, మెట్టుకూరు మనోజ్,వల్లూరు రామ్మోహన్ రెడ్డి, సిహెచ్ జగదీష్, చల్లా నర్సారెడ్డి, ఈశ్వరయ్య, మధులత, టిడిపి, బిజెపి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో నామినేషన్ బోణీ

### యుగతులసి పార్టీ అభ్యర్థి ఏకైక నామినేషన్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ల స్వీకరణకు శ్రీకారం చుట్టారు. తొలిరోజు యుగతులసి పార్టీ అభ్యర్థి నెల్లూరు కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు కృష్ణారెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు ఆయన బోణీచేస్తూ తన నామినేషన్‌ను ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మధులతకు అందజేశారు. నియోజకవర్గంలోని మండలకేంద్రమైన చేజర్ల కృష్ణారెడ్డి స్వగ్రామం. గురువారం ఒక్క నామినేషన్ స్వీకరించామని, ఈనెల 25వతేదీ నామినేషన్ల స్వీకరణకు తుది గడువు అని మధులత పేర్కొన్నారు.

### పల్లవోలులో వైసీపీ ప్రచారం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పల్లవోలు గ్రామంలో వైసీపీ ప్రచారం మండల వైసీపీ శ్రేణులు గురువారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలిపించాలంటూ ఓటర్లను కోరారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బర్రా వెంకట సుబ్బారెడ్డి మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు పంచాయతీ వైసీపీ నాయకులు గంగినేని రవీంద్రబాబు ఇందూరు విష్ణువర్ధన్ రెడ్డి చంద్ర నారాయణస్వామి షేక్ మౌలాలి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## జనార్ధన పురం పంచాయతీలో తెలుగుదేశం ఇంటింటి ప్రచారం.....



**వింజమూరుమేజర్‌న్యూస్** వింజమూరు మండలం జనార్ధన పురం పంచాయతీ ఎస్సీ కాలనీ బీసీ కాలనీ లో తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు వింజమూరు తెలుగుదేశపార్టీ నాయుకులు ఇంటింట కరపత్రాలు పంపిణీ చేసి సూపర్ 6 పథకాలను వివరించారు అదేవిదంగా ఎంపీ అభ్యర్థి అభ్యర్థి వేమిరెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు పథకాల కార్యక్రమాలను వాటి ప్రయోజనాలను వివరించారు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఏఎంసీ చెర్మన్ దంతులూరి వెంకటేశ్వరావు జిల్లాకార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి నీలం పెరుమాళ్ళు కర్నాటి మోహనరావు టీడీపీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలి



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు అగ్నిమాపక కేంద్ర ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు స్థానిక రవి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు ఫైర్ ఇన్చార్జి అధికారి ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను మాక్ డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా చేసి చూపారు అగ్ని ప్రమాదాలలో లేదా వేసవిలో స్పృహ కోల్పోయిన వారిని ఏ విధంగా కాపాడాలో తెలియజేశారు అదేవిధంగా బహుళ అంతస్థుల నుండి ఇబ్బంది పడిన వారిని ఎలా కాపాడాలో కూడా ప్రత్యక్షంగా చేసి చూపారు అగ్నిమాపక పరికరాలను విద్యార్థులకు పరిచయం చేసి ఏ పరికరాన్ని ఏ ప్రమాదాలకు ఉపయోగిస్తారో కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఎన్ మహేష్ జి శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు ఫైర్ సిబ్బంది ఉన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన చెరుకూరు వేణుగోపాల్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా నామినే నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు చిన్నతనం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే కోరిక ఉందన్నారు 25 సంవత్సరాల వయసు పూర్తి కావడంతో నామినేషన్ పత్రాలు దాఖలు చేశామన్నారు నియోజకవర్గంలో సాగు తాగునీటి కష్టాలు తీర్చడమే తన ధ్యేయమన్నారు.నామినేషన్ కేంద్రం వద్ద డిఎస్పి సాయినాథ్ ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి అనూష తిరుపతిల ఆధ్వర్యంలో సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు

# ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి రాజగోపాల్ రెడ్డితో నే సాధ్యం...

**తండ్రి గెలుపు కోసం తనయుడు విస్తృత ప్రచారం..**

**యువనేత అభినవ రెడ్డికి అడుగడుగున బ్రహ్మారథం పడుతున్న ప్రజలు...**

**గెలుపు ధీమాను వ్యక్తం చేసిన అభినవ రెడ్డి...**

**మెజారిటీ యే తమ లక్ష్యం అని అంటున్న పార్టీ శ్రేణులు...**

**గ్రామాల సమగ్రాభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..**



**జలదంకి, మేజర్ న్యూస్ :–** ఉదయగిరి అభివృద్ధి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమని తన తండ్రిని గెలిపించాలని కోరుతూ వైసీపీ యువనేత అభినవరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. బ్రాహ్మణక్రాక పంచాయతీలోని 9వ మైలు కాలనీలలో నిర్వహించిన విజయ సంకల్పయాత్ర ప్రచార కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు అభినవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రచార రథం ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కార్యసాధకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరొక్కసారి గెలిపించుకోవాలని అన్నారు. అలాగే తన తండ్రి కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. అలాగే మా కుటుంబం గత నలభై అయిదు ఏళ్లుగా ఈ ప్రాంతానికి, ప్రాంత ప్రజలకి సేవ చేస్తూనే ఉన్నాం అన్నారు. ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రేపు జరుగబోయే ఎన్నికల్లో పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి లకు ఫ్యాను గుర్తుపైన ఓటువేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఓటర్లని అభ్యర్థించారు...ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి,ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, దేవరపల్లి రఘురామిరెడ్డి, వంటేరు రామచంద్రారెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, సూరే వెంకట శేషారెడ్డి, దేవరపల్లి మధు రెడ్డి, వట్టికాళ్ళ బాలయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి టిడిపికే సాధ్యం మన్నేటి



**ఉదయగిరి మేజర్ న్యూస్** రాష్ట్ర అభివృద్ధి టిడిపికే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని సంజీవరాజు పల్లి చెరువుపల్లి గ్రామాల్లో టిడిపి జనసేన నాయకులతో కలిసి ఇంటింటా మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి ఎందుకు ఓటు వేసామని ప్రజలు బాధపడుతున్నారన్నారు ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి రాష్ట్రం నోచుకోలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు నియోజకవర్గంలో 2014 నుంచి 19 వరకు జరిగిన అభివృద్ధి ప్రస్తుతం కనిపిస్తుందని మల్ల అభివృద్ధి కొనసాగాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి కప్ప శ్రీనివాసులు సురేంద్ర రవీంద్ర ప్రవీణ్ రాజు కృష్ణ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి ఇంటింటి ప్రచారం



**దుత్తలూరు మేజర్ న్యూస్** మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు కొరకు దుత్తలూరు మండలం బ్రమ్మేశ్వరం గ్రామంలో దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యం గురువారం బ్రహ్మేశ్వర గ్రామంలో గడప గడపకు తిరుగుతూ జగనన్న సంక్షేమం కొనసాగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచి మనిషి నిగర్వి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఎంపి అభ్యర్థిగా విజయసాయి రెడ్డి రెండు ఓట్లు వేసి గెలిపించాలని నాయకులతో కలసి కోరారు.ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు లెక్కల పెద మాలకొండ రెడ్డి, దొంతిరెడ్డి ఓబుల్ రెడ్డి,వెంకట రెడ్డి, వల్లూరు వెంకట రెడ్డి ,కరాది వెంకటేశ్వర్లు, సురె రమణారెడ్డి, మీసాల సుబ్బరాయుడు, సురేంద్ర రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు రెడ్డి, కంభం మురళి, రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసేందుకు కృషి కాకర్ల ఉమ్మడి అభ్యర్థికి అడుగడుగున నీరాజనాలు



**వరికుంటపాడు మేజర్ న్యూస్** ఏళ్ల తరబడి ప్రజలకు రైతులకు శాపంగా మారిన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయువును పూర్తి చేసేందుకు తాను ప్రత్యేక కృషి చేస్తానని ఉమ్మడి అభ్యర్థికాకర సురేష్ అన్నారు ఈ సందర్భంగా వరికుంటపాడు మండలం విరువూరు, కొండాయపాలెం, ధర్మవరం, తోటల చెరువుపల్లి, కృష్ణంరాజు పల్లి ,తొడుగుపల్లి గ్రామాలలో పల్లె పల్లెకు ఎన్నికల ప్రచారం మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అభ్యర్థి కాకర సురేష్ పాల్గొన్నారు. సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలు వేసినారు ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే అయిన వెంటనే ఉదయగిరి రూపురేఖలు మారుస్తానని మార్పు తీసుకొస్తానని పాలకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని కాకర్ల సురేష్ తెలిపారు రాష్ట్రంలో 24 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్డు వేసిన ఘనత చంద్రబాబుది అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం కంభం జయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్,కన్వీనర్, జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపీపీ టు దేవన బోయిన మధు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం మాజీ మండల కన్వీనర్ వెంకయ్య ఉమామహేశ్వరరావు,రవీంద్రబాబు,ఆంద్రా బాల గురువారెడ్డి మాలెం రామ్మోహన్ రెడ్డి గుర్రం గోపి, మల్లంపాటి వెంగయ్య మైనంపాటి కొండయ్య జనసేన అధ్యక్షులు నాయబ్ రసూల్ నాయకులు యూత్ అధ్యక్షులు అశోక్ నాయుడు మండల అధ్యక్షులు ప్రభాకర్ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి జిల్లా ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శనవీన్ మాలెం రామ్మోహన్ రెడ్డి మాలం రఘురాం రెడ్డి మాల్యం అద్రత్ రెడ్డి మామిళ్ళపల్లి తిరుపతిరెడ్డి జాజం హజరత్ సర్పంచ్ ఉమామహేశ్వరి ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి వి శ్రీనివాసులు పందిటి నారాయణ పందిటి శ్రీనివాసులు ఉసిరి నారాయణ వేంపల్లి సుబ్బరాజు వేంపల్లి శ్రీనివాసరాజు వేంపల్లి జనార్ధన్ పందిటి శరత్ బాబు పందిటి శ్రీనివాసులు నాయకులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జలదంకి అభివృద్ధి కోసం టీడీపీ అభ్యర్థులని గెలిపించండి

**టీడీపీ కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి**



**జలదంకి, మేజర్ న్యూస్ :** జలదంకి అభివృద్ధి కోసం టిడిపి అభ్యర్థులుగా పోటీ చేయుచున్న ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని జలదంకి మండల టిడిపి కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన జలదంకిలో టిడిపి నాయకులు కలిసి ఇంటింటికి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ మరదలు కాకర్ల సురేఖ జలదంకి మండల టిడిపి, బిజెపి జనసేన నాయకులతో కలిసి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వంటేరు జయచంద్రా రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, కూరపాటి మాలకొండా రెడ్డి, కర్తం రాజశేఖర్ రెడ్డి, గ్రంధి రాజగోపాల్ గుప్తా, మారుబోయిన నారాయణ యాదవ్, కొల్లా రాధాకృష్ణ, గంట అశోక్ కుమార్, గోసు ప్రసాద్, కంచర్ల రామచంద్రయ్య నాయుడు, వద్దినేని మురళీ నాయుడు, ఉన్నం రవికుమార్, కడియాల వెంకటేశ్వర్ నాయుడు, మునగాల తిరుమలరెడ్డి, కొర్రపాటి రామారావు, కూరపాటి సుధాకర్ రెడ్డి, కిలారి వెంకట కృష్ణయ్య, కరుణాకర్ రెడ్డి, మార్కండేయులు, పీ శైలజ, నిమ్మకాయల మురళి, బిజెపి నాయకులు వద్దే శ్రీనాథ్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, అంబటి ప్రసాద్ నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, ఐ టి డి ఏగురి రఘు, గోసు మాలాద్రి, నల్లారి హరి, గొట్టిపాటి మనోజ్, దీవి బాబు నాయుడు, తలపనేని మధు నాయుడు, బడే వెంకట నర్సారెడ్డి, కొత్తపాలెం వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, పచ్చ పెంచలనాయుడు, కాకర్ల వెంకట్ అప్పలనాయుడు, పచ్చ మనీషా చౌదరి, పరిమి శ్రీహరి నాయుడు ప్రతాప్ కొండల రావు జలదంకి హరిబాబు నెహ్రూ నగర్ సుబ్బరాయుడు జనసేన రమేష్ రామ్మూర్తి మాధవ నట్టిపల్లి మధు, రాకేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ డిఏ కూటమి అభ్యర్థిగా నేడు కావ్య నామినేషన్.

## కావలి నియోజకవర్గం

### కావలి అభివృద్ధి కావ్యా తోనే సాధ్యం.

### గ్రంధి యానాదిశెట్టి చివరి

### కోరిక తీర్చాలని పిలుపునిచ్చిన కావ్య.




**కావలి మేజర్ న్యూస్:** కావలి టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 10 నుండి 10.30 మధ్య సమయంలో నామినేషన్ కు సంబందించిన ప్రాసెస్ మొత్తం టీడీపీ కార్యాలయంలో పూర్తి చేసి మధ్యాహ్నం 12.20 కి ఆర్డీవో కార్యాలయంలో నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్దకు వచ్చి నన్ను ఆశీర్వదించాలని కోరారు. నిరదాంబరంగా జరిగే కార్యక్రమంలో ప్రజలు పాల్గొనవద్దని, ఆశీర్వాదాలు అందిస్తే చాలని తెలిపారు.. సేవ చేయడానికి వచ్చానని, ఆర్భాటలకు దూరంగా నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని తెలిపారు. మన బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు.బీద రవిచంద్ర సూచనలతో 3 సెట్ల నామినేషన్లు వేయడం జరుగుతుందన్నారుమూడు సార్లు పోటీ చేసిన ఎమ్మెల్యే కు రెండు అవకాశాలు ఇవ్వడం జరిగిందని, అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. ప్రజల దీవెనలు, ఆశీస్సులు ఉండాలని కోరుకుంటునానని, అవకాశం కల్పిస్తే నిరంతరం ప్రజలకు సేవ చేస్తానని, గంజాయి లేని, బెట్టింగ్ లు లేని పట్టణంగా, ప్రశాంత కావలి గా చేస్తానన్నారు. నన్ను నమ్మి టికెట్ ఇచ్చిన చంద్రబాబు కుధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజలంతా సంఘీభావం తెలపాలని కోరారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ, క్రిష్ణారెడ్డి నామినేషన్ అంటే ప్రతి ఒక్కరికీ పండుగ రోజు అని తెలిపారు. కావ్య క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యే కావడం అనేది మాజీ ఏఎంసి చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి చివరి కోరిక అని దానిని నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. విజనరీ నేత చంద్రబాబు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలు చూస్తున్నారన్నారు. కావలి అభివృద్ధి చెందాలంటే కావ్య క్రిష్ణారెడ్డి ని గెలిపించుకోవాలన్నారు. కావలి ఎమ్మెల్యే అసమర్ధ, అవినీతి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రజలకు ప్రశాంతత ఉండదు కాబట్టి వైసీపీ ప్రభుత్వం రాకుండా చూడాలన్నారు. 2014, 2019 లో ఎమ్మెల్యే పై టీడీపీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఎమ్మెల్యే పక్కన నిలబడటం దారుణం అన్నారు.. ప్రజల మీద మొదలుపెట్టిన దాడులు విలేఖరుల వరకు కొనసాగాయని మండిపడ్డారు. అంతేకాకుండా పైలాన్ విధ్వంసం, ఎన్ టిఆర్ విగ్రహం ధ్వంసం చేశారన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ సుకుమార్ రెడ్డి ల కంటే రౌడీలు ఎవరైనా ఉన్నారా..? అని ప్రశ్నించారు. కావ్య క్రిష్ణారెడ్డి అనుమతులతో వ్యాపారం చేస్తే తప్పా..? అని అన్నారు. వైసీపీ తిరిగి అధికారం లోకి వస్తే మరెన్నో దాడులు దళితులపై జరుగుతాయని తెలిపారు. కావలి అభివృద్ధి చెందాలంటే కావ్య క్రిష్ణారెడ్డి రావాలన్నారు. కావలి లోని అరాచకాలు, దోపిడీలు పోయి ప్రశాంత కావలి రావాలంటే ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డి ని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. కావలి నియోజకవర్గ ప్రజలు విజ్ఞత తో అలోచించి ఓటు వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, , మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి పార్టీలో చేరికలు.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామానికి చెందిన ఏటుకూరి వెంకటేశ్వర్లు,సహా పలువురు వైసీపీని వీడి టీడీపీ లో చేరడంతో బోగోలు వైసీపీ కి గండి పడింది.బోగోలు టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు,బోగోలు మండలం ఎలక్షన్ పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి,భరత్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి టీడీపీ – బీజేపీ – జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి, కావలి ని అభివృద్ధి చేస్తాడన్న నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.

### ఎమ్మెల్యే రామిరెడ్డి ముఖ్య

### అనుచరుడు టిడిపిలో చేరిక.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరుడు 2009 నుండి ప్రజారాజ్యంపార్టీ సార్వత్రిక ఎన్నికల నుండి నేటి వరకు ప్రతాపరెడ్డికిగెలుపుకు అండగా ,చేదోడు వాదోడుగా అభిమానిగా ఉప్పాల సీనయ్య గౌడ్ ఉన్నారు. అయితే ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ వైసీపీ ప్రభుత్వం మీద విరక్తి చెంది తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని అలాగే కావలి నియోజక వర్గం కావ్యాతోనే అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో గురువారం తెలుగుదేశం పార్టీ లో చేరడం విశేషం. అంతేకాకుండా గురువారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ జరుగుతుండగా సీనయ్య టిడిపి చేరికతో వైసిపి అంతా ఒక్కసారిగా షాక్ అవ్వడం జరిగింది. అనంతరం కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా ఉప్పాలను పార్టీలోకి ఆహ్వానించారు వీరితో పాటు విష్ణు తేజ రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

### నామినేషన్ ప్రక్రియ పూర్తి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నామినేషన్ కు తన గృహము నుండి బయలుదేరుతుండగా గృహంలో హారతి పట్టి వీర తిలకం దిద్దిన సంహిత మరియు స్నేహితులు బంధువులు అభిమానులతో బయలుదేరారు. అనంతరం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఎలక్షన్ అధికారి ఆర్డిఓ సీనా నాయకు అందించారు.

## ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

### టిడిపికి ఓట్లేసి గెలిపించండి

### ఆనం రామనారాయణ రెడ్డి





**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్** తను ఆత్మకూరు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 3600 కోట్ల రూపాయల తో వివిధఅభివృద్ధి పనులు చేసి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని రాబోయే 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామనారాయణ రెడ్డి కోరారు గురువారం ఏఎస్ పేట మండలంలోని కొండమీద కొండూరు కుప్పూరుపాడు పొనుగోడు చౌట భీమవరం గ్రామాల్లో ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి క్రేన్ల సహాయంతో భారీ గజమాలను వేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆత్మకూరుటిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు వైయస్సార్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా 16 మాసాలు జైలుకెళ్ళి బయటికి వచ్చి విషపూరిత మద్యాన్ని తయారుచేసే కంపెనీలు పెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తి ఒకరని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రోడ్లు వేయకుండానే ప్రజాధనాన్ని దోచుకుని టోల్ వసూలు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసులు సైతం పెట్టించుకున్న వ్యక్తి ఒకరని ఎద్దేవా చేశారు టిడిపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్ని ప్రాంతాల్లోని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల మంచి కోరే వ్యక్తి అని తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి రవీంద్రారెడ్డిఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు మండల నాయకులు నంది వివేకానందారెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి డి హజరత్తయ్య ఏలూరి మాలాద్రి నాయుడు పైడి శ్రీనివాసులు కల్లూరు రవీంద్రారెడ్డి పొనుగోడు సర్పంచ్ పద్మయ్య నాయుడు చౌట భీమవరం సర్పంచ్ లక్ష్మీ నరసయ్య కుప్పూరుపాడు సర్పంచ్ కొమ్మి అనిత ఆ గ్రామ నాయకులు చంటి సురేష్ నాయుడు రాజయ్య మహేష్ వెంకటేశ్వర్లు నాయుడు కృష్ణయ్య నాయుడు ఎల్లారెడ్డి వీరస్వామి సుధాకర్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగన్ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

**- నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి**

**- సంక్షేమ ప్రభుత్వాన్ని ఓటుతో ఆదరించండి**

**-ప్యాకేజీలతో వచ్చిన వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి**



**మర్రిపాడు మేజర్ న్యూస్:**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు చేరాయ సంక్షేమాభివృద్ధితో పాటు సుపరిపాలన ప్రజలకు అందచేశారని, సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాం నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మర్రిపాడు మండలం బూదవాడలో స్థలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయం జగన్ మోహన్ రెడ్డి పారదర్శకంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల అందించారన్నారు. మెట్ట నియోజకవర్గాలను అభివృద్ధిలో నడిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లామని, హైలెవలెకెనాల్ పూర్తితో మెట్ట నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పార్టీలు మారుతూ వస్తున్నారని, గతంలో దివంగత మహానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయనను మంత్రిని చేశారని, ఆయన తదనంతరం ఆయన కుమారుడిని, భార్యను అనరాని మాటలు అన్న విషయం ప్రజలందరికి తెలుసునన్నారు. ఆనంతరం జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడే వైఎస్సార్సీపీలో చేరారని, వెంకటగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి గెలుపొందారని, అయితే మంత్రి పదవి ఇవ్వలేదనే కారణంతో సంక్షేమ పథకాలు అందచేస్తున్న ప్రభుత్వంపై ఎన్నో ఆవాస్తవ ప్రచారాలు చేశారని అన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలుచున్నారని అన్నారు. ఆయనకు తోడుగా మన పార్టీ నుంచి వెళ్లిపోయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా నిలుచున్నారని ఈయన ప్యాకేజీలు ఇవ్వడంతోనే ఆనం రాజకీయాలు ప్రారంభించారని, ప్యాకేజీలు తెచ్చుకున్న వారందరూ మిమ్మల్ని ఓటు అడిగేందుకు వస్తున్నారని, వారికి సరైన సమాధానం చెప్పాలని సూచించారు. సంక్షేమాన్ని అందచేసిన జగనన్న సారధ్యంలో ఎంపీగా పోటిచేస్తున్న విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## పైనంపురం సర్పంచ్ కావలి....... పసుపు పార్టీలోకి.

### మాజీ మంత్రి సోమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక.



**ముత్తుకూరు ఏప్రిల్ 18( మేజర్ న్యూస్)** పైనంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కావలి విజయ్ కుమార్ గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సోమిరెడ్డి నివాసం నందు ఈ చేరిక జరిగింది. కొంతమంది గ్రామస్తులను వెంటబెట్టుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్ కు మాజీ మంత్రి సోమిరెడ్డి తెలుగుదేశం కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా మరికొంతమందికి కండువాలు వేశారు. పార్టీలో చేరిన సర్పంచ్ ను మాజీ మంత్రి అభినందించినారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మాజీ మంత్రి సర్పంచుకు తెలిపారు. పైనం పురం గ్రామంలో భారీ మెజార్టీ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో సోమిరెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తున్నారు

### -సోమిరెడ్డి శృతి రెడ్డి..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**సర్వేపల్లి లో అత్యధిక మెజారిటీతో తన మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈసారి ఎన్నికల్లో గెలుస్తున్నారని అందులో ఎటువంటి డౌటే లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి అన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీల్లో సోమిరెడ్డి శృతి రెడ్డి టిడిపి తరపున గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లలో రాష్ట్రం, సర్వేపల్లి నియోజకవర్గం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు ,అభివృద్ధిని అందించగలిగే సామర్థ్యం కలిగిన ప్రభుత్వం టిడిపి జనసేన బిజెపి కూటమేనని ఆమె తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిరెడ్డి హనుమారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, యాదవ్, సుజిత్ రెడ్డి,తాళ్లపల్లి.తిరుపాల్ రెడ్డి,కడియాల లక్ష్మీ,సుజిత్ రెడ్డి, వంశీ రెడ్డి మండల మహిళా అధ్యక్షులు ఆదాల.సుగుణమ్మ, అరుణమ్మ,,పల్లారపు.కృష్ణ,కోటా విజయ్ రెడ్డి, కార్యకర్తలు, యూత్,అభిమానులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దువ్వూరుకు....... భాజపా తీర్థం.

### పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో చేరిక.



**ముత్తుకూరు ఏప్రిల్ 18( మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్లూరు గ్రామ సర్పంచ్ దువ్వూరు విజయ్ కుమార్ రెడ్డి ఎవరు ఊహించిని విధంగా జాతీయస్థాయి పార్టీ భారతీయ జనతా పార్టీలో చేరారు. గురువారం అధికార పార్టీని వదులుకొని కమలం గూటికి చేరుకున్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో భాజాపాతీర్థం పుచ్చుకున్నారు. రాజమండ్రి లోని క్యాంప్ కార్యాలయంలో ఈ చేరిక జరిగింది. సర్పంచ్ తో పాటు ఆయన సోదరుడు దువ్వూరు హరిప్రసాద్ రెడ్డి, రామ్మోహన్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో వారందరికీ పార్టీ అధ్యక్షురాలు ఆహ్వానం పలుకుతూ బిజెపిలో చేర్చుకున్నారు. అధికార పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్న ఆయన కమలం పార్టీకి చేరుకోవడంతో పలువురు చర్చించుకున్నారు. కుటుంబపరంగా పేరు ప్రఖ్యాతలు కలిగి ఉన్న దువ్వూరు కుటుంబ సభ్యులు వైకాపాను విడిచిపెట్టారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త అయినటువంటి దువ్వూరు బిజెపిలో చేరడం పట్ల చర్చనీయాంశంగా మారింది. సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్ రావు విజయానికి కృషి చేయాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు సర్పంచ్ కు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేళ్ళపాలెం సంపత్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ఇంటింట ప్రచారంలో వైసీపీ నాయకులు..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..** పట్టణంలోని నరసా రెడ్డి కాలనీ, గురువారం సాయంత్రం ఇంటి ఇంటికి ప్రచారంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి వైసిపి కరపత్రాన్ని అందజేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు వైసీపీ ప్రభుత్వంలో జరిగినటువంటి అభివృద్ధి పనులను, అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. కరోనా సమయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి చేసినా సేవలను ఒకసారి ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కరోనా కాలంలో లో పట్టణ ప్రజలు ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితుల్లో ప్రతి ఇంటికి పెద్ద బిడ్డగా నిలబడి నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేసారని గుర్తు చేసారు. ఇప్పుడు ఓటు రూపంలో కాకానికి కృతజ్ఞతలు తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. రేపు జరగనున్నటువంటి సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని, తిరుపతి పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్త, పాత వెల్లంటి లో ఆదాల ఇంటింటా ఎన్నికల ప్రచారం



### ... పెద్ద ఎత్తున స్వాగతం పలికిన గ్రామస్తులు

### .. అభివృద్ధి కావాలంటే గెలిపించాలని కోరిన ఆదాల



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తవెల్లంటీ గ్రామ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. మే 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి కొత్తవెల్లంటి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ, మంగళ హారతులు పడుతూ, గుమ్మడికాయలతో దిష్టి తీసేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిపై తమ అభిమానాన్ని కొత్త వెల్లంటి, పాత వెల్లంటి గ్రామస్తులు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం అనంతరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు ఒకసారి కూర్చొని గత పాలనకు నేటి పాలనకు, గత నాలుగు సంవత్సరాల ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పరిపాలన, బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో తన పరిపాలన గూర్చి ఆలోచించి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూడా నెరవేర్చిన దాఖలు ఇప్పటివరకు లేవన్న విషయాన్ని ప్రజలు ఒక్కసారి స్పష్టంగా గుర్తు చేసుకోవాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ తూ.చా తప్పకుండా అమలు చేసిన విధానాన్ని కూడా ప్రజలు ఒకసారి గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారులి. కొత్తవెల్లంటి గ్రామంలో తాను గతంలో ఇన్చార్జిగా ఉన్నప్పుడు, ఇప్పుడు ఇన్చార్జిగా ఉండగా చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని ఆ అభివృద్ధిని కూడా ఒకసారి గ్రామస్తులు చర్చించుకుని మంచి నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మోసపూరిత వాగ్దానం చేస్తున్న చంద్రబాబు నాయుడు ని ప్రజల నమ్మవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారులి. తాను సంపాదన కోసం రాజకీయాలలోకి రాలేదని, కేవలం ప్రజాసేవ చేయాలన్న మంచి ఉద్దేశంతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించానని, ఇప్పటివరకు తనపై ఎటువంటి అవినీతి ఆరోపణ లేకుండా ప్రజాసేవలోనే నిత్యం కొనసాగుతున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్త వెల్లంటి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు దేవసేన, కొత్తవెల్లంటి గ్రామ వైస్సార్సీపీ నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, శివారెడ్డి, పాపిరెడ్డి, దశరథరామరెడ్డి, కృష్ణారెడ్డి, సీతారాంరెడ్డి, లీలామోహన్ రెడ్డి, బి మల్లికార్జున్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర సేవదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, నియోజవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే..

**- వచ్చే ఐదేళ్లలో మేరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు..**

**- నెల్లూరులో భూగర్భ విద్యుత్ లైన్లకు కృషి..**

**- ప్రతిపక్ష కుటమి దళిత, గిరిజన, బడుగు,బలహిన వర్గాలకు వ్యతిరేకం**

**- టీడీపీ అభ్యర్ధులను ఓడించండి..**

**- విజయసాయిరెడ్డి**



నెల్లూరు, (మేజర్ న్యూస్)వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్ల కాలంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు..నెల్లూరు సిటీ నియోజకవర్గం 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్కు వద్ద ఎన్నికల బహిరంగ సభ,ఇంటింటా ప్రచారాలను ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, సీటి అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ..నా సొంత గడ్డ నెల్లూరులో పోటి చేసే అవకాశం కల్పించిన మా పార్టీ అధ్యక్షుడు సిఎం జగన్ గారికి ధన్యవాదాలు తెలిపారు..నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను ప్రైవేటు బడులకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందన్నారు.. పేద విద్యార్థుల దగ్గర బలవంతంగా ఫీజులు వసూలు చేసిన జలగలు టిడిపి అభ్యర్థులని మండిపడ్డారు.. విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో,ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జగన్ గారు ప్రభుత్వ బడులను అభివృద్ధి చేశారు..విద్యను వ్యాపారంగా మార్చిన నారాయణను ఓడించాలని పిలుపునిచ్చారు..టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారంలో కనిపిస్తున్న ఆర్భాటం నిజంగా పొంగే అని నెల్లూరు జనం గ్రహిస్తున్నారని చెప్పారు..సిటి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా జగన్ చేసిన సంక్షేమ పథకాలు వస్తున్నాయని ప్రజలు చెప్తుతారని అన్నారు, మళ్లి జగన్ గారు సిఎం అయితే అనే పథకాలు కొనసాగుతాయని చెప్పారు..నెల్లూరు ఎంపిగా విజయసాయిరెడ్డి గారిని గెలిపించుకుంటే నెల్లూరు అభివృద్ధికి తోడవుతారన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని, మనకు అందుబాటులో ఉంటే ఖలీల్ ను గెలిపించుకోవాలని పిలుపునచ్చారు. టిడిపి డబ్బులతో రాజకియం చేయాలని చూస్తుందని మండిపడ్డారు..ఈ ప్రచారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, ముక్కాల ద్వారక నాథ్, డివిజన్ కార్పొరేటర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు....

# అక్రమ రవాణాపై ఉక్కు పాదం

**ఎన్నికల నియమావళికి కట్టుబడి పని చేయండి**

**ఎస్ఈబి అధికారులను**

**ఆదేశించిన జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్**



నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ కె అరీఫ్ హఫీజ్ ఎస్ఈబి అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్ఈబి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పనిచేయుచున్న అధికారుల వివరాలు, వారి విధి నిర్వహణ పనితీరు, సంబంధిత పోలీస్ స్టేషన్ ల పరిధిల గురించి తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి నిర్వర్తించాల్సిన ఎన్ఫోర్స్మెంట్ కార్యాచరణపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేసి అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి,పేకాట, నిషేధిత మత్తుపదార్థాలు అమ్మకం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. అక్రమ మద్యం రవాణా, నాటు సారా తయారీ, మాదక ద్రవ్యాల విక్రయంకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేలా నిఘా వ్యవస్థలను పటిష్టపరుచుకొని, ఆకస్మికంగా దాడులు జరిపి సీజ్ చేయాలన్నారు.

ఎంసిసి నిబంధనల పట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉండి, ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వర్తించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే అధికారులు సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ, అప్రమత్తంగా ఉంటూ ఎన్డిపిఎల్, డిపిఎల్ లిక్కర్ జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా పెంచాలన్నారు. మద్యం స్టాక్ పాయింట్లు, బార్ అండ్ రెస్టారెంట్లను తరచూ తనిఖీ చేసి ఏమైనా అవకతవకలను గుర్తించిన ఎడల ఆకస్మిక దాడులు నిర్వహించాలన్నారు. ఎన్నికలను ప్రలోభ పెట్టె వస్తువుల డంపులను గుర్తించి, జాయింట్ రైడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో దాడులు నిర్వహించాలని ఆదేశించారు. విధులలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, అధికారులు సమన్వయంతో కలిసి అప్రమత్తంగా విధులు నిర్వహించి, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఈ ఎస్ కె బాబు శ్రీధర్ , జిల్లాలోని ఎస్ఈబి ఇన్స్పెక్టర్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 45 రోజుల్లో నవశకం మొదలుకానుంది...

**-నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో**

**టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



నెల్లూరు (మేజర్ న్యూస్ )నెల్లూరు సిటీ నియోజకవర్గం 48వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పొంగూరు నారాయణలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివశిస్తున్నారని, ఏ ఇంటికి వెళ్ళినా తమ బాధల గోడు వినిపిస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఈ ఐదేళ్ళలో పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. వచ్చే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలందరూ తమ ఓట్లతో మద్దతు తెలపనున్నారని, నేటి నుండి సరిగ్గా 45 రోజుల తర్వాత జూన్ 4 నుండి మన రాష్ట్రంలో నవశకం మొదలుకానుందన్నారు.అభివృద్ధికి ఈ ఎన్నికల్లోనే బీజం పడనుందని అన్నారు. రానున్న ప్రభుత్వంలో మన నెల్లూరు సిటీ నుండి బలమైన ప్రాతినిధ్యం ఉండేలా ఎంపీగా వీపీఆర్ ని, ఎమ్మెల్యేగా నారాయణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరినీ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జగనన్న ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించండి - ఆదాల హిమబిందు**



నెల్లూరు (మేజర్ న్యూస్) పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజారంజక పాలనను అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి మళ్లీ ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారం అందించాలని నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదరణ ప్రభాకర్ రెడ్డి గారి కుమార్తె ఆదాల హిమబిందు ప్రజలను కోరారు. ఈ మేరకు ఆమె గురువారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ బుజబుజ నెల్లూరులో ఆ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఏ ప్రాంతంకు వెళ్లిన నియోజకవర్గంలో నాన్నగారు ఏడాది కాలం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు తనకు వివరించడం చాలా సంతోషంగా ఉందని ఆదాల హిమబిందు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డిగార్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడప ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ ఇంచార్జ్ షేక్ నవాబ్ జాన్, డివిజన్ పరిశీలకులు, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్దేపూడి రవీంద్ర, మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, సయ్యద్ షఫీ హుసైన్,రవీంద్ర లాయర్, అమీర్ జాన్, పొడమేకల శ్రీ హరి యాదవ్, హంషీద్ అలీ, మహిళా నాయకులు బీబీజాన్, లక్ష్మమ్మ, మాధవి, వసంత, సలోమి, అన్వార్, జబ్బార్, మూల మల్లిఖర్జున్, రాజపూ రాము, పొదమేకల సులోచనమ్మ, కృష్ణంరాజు,మౌలా, బాషా, మస్తాన్, మున్వర్, వీర, జలధార, ఖాదర్ బాషా తదితరులతోపాటు నగర వైఎస్ఆర్ సీపీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ పాశం శ్రీనివాస్, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, ఆనందరావు, వెంకటరమణ, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ముంగమూరు భార్గవి రెడ్డి, నందూరి హరిత రెడ్డి 25వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్**

**- టీడీపీలోకి 20వ డివిజన్ కీలక నేతలు**



నెల్లూరు (మేజర్ న్యూస్)నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు ఆగడం లేదు. సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్నకొద్దీ డివిజన్లలో వైసీపీ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. స్థానిక 20వ డివిజన్ లో ఎన్నో ఏళ్లుగా డివిజన్ రాజకీయాలు శాసిస్తున్న అన్నంగి రమణయ్య, డబ్బుగుంట వెంగయ్య, పాలకుర్తి శ్రీనివాసులు వారి మిత్రులు తదితరులు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అన్నంగి రమణయ్య, పాలకుర్తి శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, రూరల్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, దిలీప్, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.